మేడారం ప్రసాదానికి విశేష స్పందన

పరిగి టౌన్ , ఫిబ్రవరి 25 : టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ద్వారా మేడారం సమ్మక్క-సారలమ్మ ప్రసాదాన్ని అందజేసేం దుకు ముందుకు రావడంతో మేడారం వెళ్లలేని భక్తులు లాజిస్టిక్స్ విభా గం ద్వారా ప్రసాదాన్ని బుక్ చేసుకుంటు న్నారు. ఈ నెల 14 నుంచి 25వ తేదీ వరకు బుకింగ్‌ను స్వీకరిస్తున్నామని లాజిస్టిక్ విభాగం ఎగ్జిక్యూటివ్ విశ్వనాథం గౌడ్ తెలిపారు. భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని ప్రసాదాన్ని బుక్ చేసుకున్న భక్తులకు త్వరలో పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు.

మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుపై హర్షం

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 25: జీవో 317 సమస్యలపై ప్రభుత్వం మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయడంపై ఐక్య ఉపాధ్యాయ సంఘం(యూటీఎఫ్) మండలం అధ్యక్షుడు గోపాల్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జీవో 317 అమలు ద్వారా ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవడం, ఇబ్బందులకు గురికావడం జరిగిందని, భార్యా భర్తలు వేర్వేరు ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ ఇబ్బందులు పడుతున్నా రని ఆయన అన్నారు. 317 జీవో ద్వారా ఉత్పన్నమైన సమస్యలను ఉప సంఘం అధ్యయనం చేసి సత్వరమే సానుకూల పరిష్కారాలను ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని గోపాల్ కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కులకచర్ల, ఫిబ్రవరి 25 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామ ఎస్సీ కాలనీలో ఉపాధిహామీ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులు గ్రామ, మండల నాయ కులు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లక్ష్మీఆనంద్, మాజీ ఉపసర్పంచ్ చంద్రభూపాల్‌రావు, నాయకులు సర్పోద్దీన్, భీంభాస్కర్, బోయిని కృష్ణయ్య, ఉప్పు సోమలింగం, గుండ బాలకిష్టయ్య, వేముల రాములు, కాకి నందు, కిన్నర్ కృష్ణయ్య ఫీల్డ్ అసిస్టెంట్ డప్పు అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి సేవలు వినియోగించుకోవాలి

కులకచర్ల, ఫిబ్రవరి 25 : పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తన ఆస్పత్రి ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తున్నారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముజాహిద్‌పూర్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ ఆనంద్ అన్నారు. ఆదివారం ముజాహిద్‌పూర్ గ్రామంలో టీఆర్ఆర్ ఆస్పత్రికి పలువురిని పంపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచితంగా వైద్యం అందించడంతో పాటు ఉచితంగా ఆస్పత్రికి తీసుకువెళ్లేందుకు తన వైద్య కళాశాల బస్సులను కేటాయించారని తెలిపారు.

సభను విజయవంతం చేయండి

దోమ, ఫిబ్రవరి 25: ఈ నెల 27న ప్రియాంకా గాంధీ నేతృత్వంలో జరిగే చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని దోమ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలిరావాలని ఆయన కోరారు.

NOTICE

Notice is hereby given that the Partnership Firm under the name and style of M/s. ALEKHYA HOMES vide firm registration number 2529 of 2017, having its place of business at Flat No. 707, Block No. 24, Rain Tree Park, KPHB, Malaysian Township, Kukatpally, Medchal, Hyderabad, Telangana -500072 is being dissolved by mutual consent on and from 26/02/2024. If anyone has any objection for the above said dissolution, send your reason(s) for the same along with the details to the following undersigned within 7 (Seven) days of this publication.

Sd/- Mrs. Rajeshwari Ketharaju and Mrs. Naga Sai Spandana Ketharaju
Flat No. 707, Block No. 24, Rain Tree Park, KPHB, Malaysian Township, Kukatpally, Medchal, Hyderabad, Telangana -500072

IN THE COURT OF THE HONORABLE ADDL. JUNIOR CIVIL JUDGE AT: SHADNAGAR
O.S.NO. 286 OF 2019

BETWEEN:
R.Yadi reddy ... Plaintiff
AND
R.Bhimreddy & others .... Defendants
To,
7. Parvathamma W/o Narayana Reddy, Age: 78 years, Occ: Nil, R/o. Gollapally village, Shamshabad Mandal, R.R. District,
12.Saroj Agarwal S/o Vinod Agarval, Age: 48 years, Occ: Business, R/o. 14-5-314 & 316/3, Shahinayath Gundj, Begum Bazar, Hyderabad.
13. Vinod Agarwal S/o Late Kesar Dev Agarval, Age: 55years, Occ: Business, R/o.14-5-314 & 316/3, Shahinayath Gunj, Begum Bazar, Hyderabad-12.
14. Mr. Ali Mohamed Ali Albreiki S/o Mohamed Ali Albreiki, Age: 73 years, Occ: Business, R/o Barkas, Hyderabad, Telangana State.

Take Notice that the plaintiff filed above suit for Partition and separate Possession against you and others before the Hon'ble Addl. Junior Civil Judges Court Shadnagar, Ranga Reddy Dist., and you have to appear before the said Hon'ble Court either in person or by your counsel on 29-02-2024 at 10:30 AM failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE COURT//

M. SRIDHAR Advocate & Notary
Shadnagar, Ranga Reddy Dist PIN - 509216

ఘనంగా కాశీవిశ్వేశ్వరుడి కల్యాణం

ధారూరు, ఫిబ్రవరి 25 : మండలంలోని పులిచింతల మడుగుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని శేరిగడ్డతండాలో ఆదివారం కాశీవిశ్వేశ్వరుడి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అగ్నిగుండం కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధం గా మాణికేశ్వరీ దేవికి భక్తులు బోనాలను సమర్పించడంతోపాటు హోమాలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు గురుదోట్ల, అంపల్లి, పులిచింతల మడుగుతండా, జీడిగడ్డతండా, గురుదోట్ల తండా, అంపల్లి తండా గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

అమ్మవారికి సమర్పించేందుకు బోనాలను తీసుకెళ్తున్న మహిళలు

ఆత్మీయ సమ్మేళనం..

దోమ, ఫిబ్రవరి 25 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1994-95లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు గతంలో విద్యాబోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిగి టౌన్, ఫిబ్రవరి 25 : ప్రతి ఒక్కరూ దైవభక్తి అలవర్చుకోవాలని ఎమ్మెల్యే రామ్మో హన్‌రెడ్డి సూచించారు. ఆదివారం మండల పరిధిలోని మిట్టకోడూరు గ్రామంలో జరుగు తున్న మాణిక్ ప్రభు ఉత్సవాల్లో జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డితో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు లాల్‌కృష్ణప్ర సాద్, పార్టీ మండల అధ్యక్షుడు పరశురాంరెడ్డి, నాయకులు మాణిక్యం, జగదీశ్వర్ పాల్గొన్నారు.

ఆదిబట్ల, ఫిబ్రవరి 25 : నియోజకవర్గంలోని ప్రజలందరూ చల్లగా ఉండాలని మంగళ్‌పల్లి మహ మ్మయమ్మ అమ్మవారిని వేడుకున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. శనివారం రాత్రి మంగళ్‌పల్లి మహమ్మయమ్మ జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే పా ల్గొని పూజలు చేశారు కార్యక్రమంలో జడ్పీటీసీ మహిపాల్, కాంగ్రెస్ నాయకులు గురునాథ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రజినీకాంత్‌గౌడ్, పాండురంగారెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు

భక్తి శ్రద్ధలతో 'షబ్ ఏ బరాత్'

కందుకూరు, ఫిబ్రవరి 25: భక్తి శ్రద్ధలతో ముస్లింలు 'షబ్ ఏ బరాత్'ను ఆదివారం జరుపుకున్నారు. ముస్లిం సోదరులు గ్రామాల్లోని సమాధుల వద్దకు వెళ్లి పువ్వులతో ఫాతి ఇచ్చారు. పేదలకు దాతృత్వం, ఆహారాన్ని అందించారు. మరణించిన వారి జ్ఞాపకార్థం రాత్రి వేళల్లో జాగరణ చేయడం అనవాయితి. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండీ దావుద్, ముస్లింలు పాల్గొన్నారు.

ప్రార్థనలు చేస్తున్న ముస్లిం నాయకులు

మాజీ ఎంపీటీసీ వెంకటేష్ సేవలు మరవలేనివి

బడంగ్‌పేట, ఫిబ్రవరి 25: నిత్యం ప్రజల సమస్యలపై పరితపిస్తూ ప్రజలకు ఎంతో సేవ చేసిన మాజీ ఎంపీటీసీ గౌర వెంకటేష్ సేవలు మరవలేనివని నాయకులు కొనియడారు. ప్రతి సంవత్సరం గౌర వెంకటేష్ వర్ధంతిని పార్టీలకు అతీతంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఆదివారం బడంగ్‌పేటలో సంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అందరి ఆదరాభిమానాన్ని వెంకటేష్ చూరగొన్నారని వక్తలు అన్నారు. వెంకటేష్ ఆశయ సాధనకు కృషి చేస్తామని పలువురు నేతలన్నారు. కార్యక్రమంలో సంజీవ రెడ్డి, కర్రె బల్వంత్, ప్రభు, గట్టు బాలకృష్ణ, చిత్రం శ్రీను. శ్రీకాంత్ ఉన్నారు.

గూడూరు కాంగ్రెస్ పార్టీ కమిటీ నియామకం

కందుకూరు, ఫిబ్రవరి 25: కందుకూరు మండల పరిధిలోని గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని నియమించినట్లు మండల కో ఆర్డినేటర్ ఎండీ అప్జల్ భేగ్ తెలిపారు. ఆదివారం గ్రామంలో సమావేశం నిర్వహించిన అనంతరం, అధ్యక్షునిగా ఐనవోలు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గొల్కొండ సాయిలు, కార్యదర్శిగా నర్ల రాఘవేందర్, యూత్ అధ్యక్షునిగా చిలకల శ్రీరాములు, కార్యదర్శిగా రాము, కమిటీ సభ్యులుగా నర్సింహ కుమార్, సురేందర్, లింగయ్య, కిషన్, అజ్జు, దేవేందర్, శేఖర్, రాంబాబు, నర్సింహ, శ్రీకాంత్, బాలు, శ్రీను, శ్రీశైలం, సుధాకర్, మహేందర్, ప్రవీణ్, శ్రీను, రఫీక్, విజయ్, బాలక్రిష్ణ, యోహనులను ఏకగ్రీంగా ఎన్నుకున్నారు.

విజేత జట్టుకు జ్ఞాపికలు అందజేత

ధారూరు, ఫిబ్రవరి 25 : మండల కేం ద్రంలో వారం రోజులుగా నిర్వ హిస్తున్న గడ్డం శైలజ మెమోరియల్ క్రికెట్ టోర్నీ లో గెలుపొందిన జట్టుకు ఆదివారం ధారూరు ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్ జ్ఞాపి కలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమం లో నాయ కులు, యువకులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవకు తరలిన భక్తులు

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 25 : మండలంలోని రేగడి మైలారం గ్రామానికి చెందిన 11 మంది భక్తులు ఆదివారం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి సేవకు తరలి వెళ్లారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామానికి చెందిన ఆర్గనైజర్ చంద్రశేఖర్‌గౌడ్, టీం లీడర్ దాసరి రాములు ఆధ్వర్యంలో భక్తులు తిరుమలకు బయలుదేరి వెళ్లారు. వీరు తిరుమలలో వారం రోజులపాటు భక్తులకు వివిధ రకాల సేవలు అందించే కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ఉత్సాహంగా కుస్తీ పోటీలు

వికారాబాద్, ఫిబ్రవరి 25 : మోమిన్‌పేట మండల పరిధిలోని వెల్‌చాల్ గ్రామం బొంబాయి కల్యాణ్ హజిమలంగ్‌షా బాబా ఉర్సు ఉత్సవాల కార్యదర్శి సిరువాటి ఆంజయ్యస్వామి ఆధ్వర్యంలో ఆదివారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మూడు రాష్ట్రాలకు చెందిన కుస్తీ క్రీడాకారులు దాదాపు 100 మంది వరకు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి అందజేశారు. మొదటి బహుమతి రూ.11వేలు, హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి గెలుపొందాడు. రెండో బహుమతి రూ.5వేలు మహారాష్ట్రకు చెందిన క్రీడాకారుడు గెలుపొందాడు. వీరికి వెల్‌చాల్ మాజీ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మల్లేశం, మాజీ సర్పంచ్ ఇబ్రహీం, మొరంగపల్లి మాజీ సర్పంచ్ మణయ్య, ఎంపీటీసీ కుశల్‌కుమార్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అందరికీ నాణ్యమైన విద్యనందించాలి

మాట్లాడుతున్న సివిల్‌జడ్జి యశ్వంత్‌సింగ్‌చౌహాన్

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 : విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని.. పాఠశాలలను సామాజిక బాధ్యతతో నిర్వహించాలని ఇబ్రహీంపట్నం సివిల్‌కోర్టు జడ్జి యశ్వంత్‌సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. మెంట్‌లిటేరాజీ కిడ్జ్ స్కూల్ వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి జీవితంలో స్థిరపడాల న్నారు. చదువుకునే రోజుల నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాపై అప్రమత్తం కావాలి

కందుకూరు, ఫిబ్రవరి 25: విద్యుత్ సరఫరాలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఈ రాజారాంరెడ్డి తెలిపారు. కందుకూరు మండల కేంద్రంలో గల విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన విద్యుత్‌తో పాటు అంతరాయం ఏర్పడకుండా సరఫరా చేయడంలో అధికారులతో పాటు సిబ్బంది పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలని ఏ మాత్రం అలసత్వం వహించరాదని తెలిపారు. అంతరాయం ఏర్పడినప్పుడు సకాలంలో స్పందించాలని, నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అందుకు కావాల్సిన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఏఈలు తమ పరిధిలో విద్యుత్ సరఫరా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏడీఈ కేవీన్ రెడ్డి, ఏఈ రమేశ్‌గౌడ్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

శివపార్వతుల విగ్రహాలను ఊరేగింపుగా ఆశ్రమానికి తీసుకొస్తున్న దృశ్యం

పెద్దేముల్, ఫిబ్రవరి 25 : మండలంలోని జనగాం గ్రామ శివారులోని అనంత బృందావన యోగాశ్రమంలో శివపార్వతుల కల్యాణం ప్రతి ఏడాది మాదిరిగానే ఆదివారం అనంతస్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచే పంచముఖ ఆంజనేయుడి కి అభిషేకం, గ్రామంలోని శివాలయం నుంచి పార్వతీపరమేశ్వరుల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రియశిష్యుడు సిద్ధప్పస్వామి ఎనిమిదో సంతతి మనువడు రామకృష్ణ పరాబ్రహ్మస్వామి హాజరై భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలను వినిపించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తులకు జ్ఞానంతోపాటు దైవచింతన ఏర్పడుతుందని.. ప్రతి పనికీ గురువు అవసరమని, గురువు లేని ఏ విద్యఅయినా గుడ్డిదేనని వివరించారు. భగవంతుడి సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలని సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాలు ఓం నమః శివాయ నామస్మరణతో మార్మోగాయి. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అనంతయ్యస్వామి, ప్రభుస్వామి,శంకర్ జీ, నరేశ్, తాండూ రు రూరల్ సీఐ అశోక్ గౌడ్, ఎస్ఐ గిరి, శిష్య బృందం, ఆయా గ్రామాల భజన మండలి సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాండూరు నుంచి అయోధ్యకు..

తాండూరు, ఫిబ్రవరి 25: అయోధ్యలోని రాముడి దర్శనానికి తాండూరు నుంచి 300 మంది భక్తులు ఆదివారం ప్రత్యేక రైలులోవెళ్లారు. తాండూరు నుంచి ఆస్తా వరకు వెళ్లిన ప్రత్యేక రైల్లో శ్రీరాముడి భక్తులు ఉత్సాహంగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భక్తులు రైలుకు పూజలు చేసి ప్రారంభించారు. ఎన్నో ఎండ్ల నుంచి ఎదురు చూస్తున్న రాముడి గుడిని ప్రధాని మోదీ ఆధ్వర్యంలో నిర్మించడం గొప్ప విషయమన్నారు. హిందువులందరూ తప్పక ఆయోధ్య రాముడిని దర్శించుకోవాలని కోరారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ పెంటయ్య

పూడూరు, ఫిబ్రవరి 25: యువకులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ పెంటయ్య పేర్కొన్నారు. ఆది వారం పూడూరు మండలం అంగడి చిట్టం పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మండల జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారుగా రూ.70వేలు ఖర్చుతో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్టుకు ఎమ్మెల్యే రామ్మో హన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజే యనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బి,రవి, బండల విఠలయ్య, యువజన నాయకులు పోతుల శేఖర్,మాదరం శ్రీను, గొర్లకాడి రాజు, మల్గ ప్రవీణ్, ఓం ప్రకాష్‌గౌడ్, యువజన స ఘల సభ్యులు ఉన్నారు.

రేపు ఆలయ వార్షికోత్సవం

చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 25 : మండల కేంద్రంలోని షిర్డీ సాయిబాబా ఆలయ నాల్గో వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆల య కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 5.45కు కాకడ హారతి, 6.15కు సాయిబాబాకు అభిషేకం, 8.15కు హోమం, 9.45కు సాయి పత్రం, మధ్యాహ్నం 12 గంటలకు సాయిబాబాకు హారతి, 2గంటల30 నిముషాలకు అన్నదానం, సాయంత్రం 5గంటల 30 నిముషాలకు కోలాటం, సాయంత్రం 6గంటల 15నిముషాలకు ధూప పుష్పార్చన, 6గంటల30నిముషాలకు లక్షపుష్పార్చన, రాత్రి 8గంటల 15 నిముషాలకు తేజ హారతి ఉంటుందని సభ్యులు తెలిపారు.

నేడు సీపీఐ ఆందోళనలు

పరిగి టౌన్, ఫిబ్రవరి 25 : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు నల్ల చట్టాలను వెంటనే వాపసు తీసుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముం దు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ పరిగి నియోజకవర్గ కార్యదర్శి పీర్‌మహ్మద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311956-All

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

యాలాల, ఫిబ్రవరి25: తాండూరు పట్టణంలోని శాంతిమహల్ చౌరస్తా టెలిఫోన్ టవర్ పరిసర సమీ పంలో పేకాట ఆడుతున్న వారిని తాండూరు పోలీ సులు అరెస్ట్ చేశారు. ఇక్కడ పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో పట్టణ సీఐ, సిబ్బందితో కలిసి ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 7,130 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ తెలిపారు. అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కందుకూరు, ఫిబ్రవరి 25: కందుకూరు జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు ఒక వేడుకలా వారి సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కందుకూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1994 - 1995వ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు పాఠశాలలో సమావేశం అయ్యారు. అలనాటి ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించారు. అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పుడు చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. వారు స్థిరపడ్డ రంగాలను చెప్పుకొని ఆనందం వ్యక్తం చేశారు. 30 యేండ్ల అనంతరం కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా సహ పంక్తి భోజనాలు చేశారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు జగన్మోహనా చారి, పెంటారెడ్డి, సుదర్శన్, దుర్గాలత, విద్యార్థులు పాల్గొన్నారు.

అలనాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962